2వ అధ్యాయము

సంబంధ భాష్యము

"అత్ర చ దృష్ట్వా తు పాండవానీకం (1-2) ఇతి ఆరభ్య న యోత్స్య ఇతి గోవిందముక్త్వా తూష్ణీం బభూవ హ (2-9) ఇత్యేతదంతః ప్రాణినాం శోకమోహాదిసంసారబీజభూతదోషోద్భవకారణప్రదర్శనార్థత్వేన వ్యాఖ్యేయో గ్రంథః।" "తథా హి।"

→ ఈ గీత యందు, పాండవానీకము చూచి అనే శ్లోకంతో మొదలిడి నేను యుద్ధము చేయను అని గోవిందునితో పలికి మిన్నకుండెను అనే శ్లోకంతో అంతమయ్యే గ్రంథము నకు ప్రయోజనము -- జీవులకు శోకము (మనస్తాపము), మోహము (అవివేకము) మొదలైన సంసారము యొక్క బీజము లయిన దోషములు పుట్టుటకు గల కారణము (అహంకార మమకారములు) ను నిరూపించుటయే. ఆ విధముగా ఈ గ్రంథ భాగము యొక్క తాత్పర్యమును తెలియవలెను. అది యుక్తమే గదా।

"అర్జునేన రాజ్య గురు పుత్ర మిత్ర సుహృత్ స్వజన సంబంధి బాంధవేషు అహం ఏషాం మమ ఏతే ఇత్యేవం భ్రాంతి ప్రత్యయ నిమిత్త స్నేహ విచ్ఛేదాది నిమిత్తౌ ఆత్మనః శోకమోహౌ ప్రదర్శితౌ, కథం భీష్మమహం సంఖ్యే (2-4), ఇత్యాదినా॥"

→ అర్జునునకు రాజ్యము, పెద్దలు, కొడుకులు, మిత్రులు, హితకారులు, తన వారు, సంబంధికులు, బంధువులు అను వారిపై, నేను వీరికి చెందిన వాడను, వీరు నా వారు, అనే ఇట్టి భ్రాంతి జ్ఞానము కలదు. దాని కారణముగా వారిపై ఆసక్తి, వారితో వియోగము కలుగును అనే కారణములచే అర్జునుని యందు శోకము, మోహము కలిగెను. ఈ విషయము నాతడు -- నేను యుద్ధముతో భీష్ముని -- ఇత్యాది వచనముల ద్వారా తేట తెల్లము చేసెను.

" శోకమోహాభ్యాం హి అభిభూతవివేకవిజ్ఞానః స్వత ఏవ క్షత్రధర్మే యుద్ధే ప్రవృత్తోఽపి తస్మాద్ యుద్ధాద్ ఉపరరామ। పరధర్మం చ భిక్షాజీవనాదికం కర్తుం ప్రవవృతే।"

"
→ ఏల యనగా, అర్జునుడు తనంతట తానే క్షత్రియ (స్వ) ధర్మమగు యుద్ధము నందు ప్రవర్తించెను. కానీ, అతని (ధర్మాధర్మ, ఆత్మానాత్మ) వివేక విజ్ఞానమును శోక మోహములు పరాభవము చేసినవి. అందువలననే అతడు యుద్ధము నుండి వెనుకకు తగ్గెను. పైగా, ఇతరుల (సన్యాసుల) ధర్మమైన భిక్షాటనము ఇత్యాదులను చేయుటకు ప్రవర్తించెను.

"
తథా చ సర్వప్రాణినాం శోకమోహాదిదోషావిష్టచేతసాం స్వభావత ఏవ స్వధర్మపరిత్యాగః ప్రతిషిద్ధసేవా చ స్యాత్।

→ ఇక్కడ మనం చర్చ చేస్తున్నాము - అర్జునుడు తన కర్తవ్యం తాను చేయుటకు నిరాకరిస్తున్నాడు. తన ధర్మము కానిది ఇతరుల యొక్క ధర్మము, పర ధర్మము స్వధర్మము, పరధర్మము. So స్వ ధర్మాన్ని ఆచరించాలి, పరధర్మాన్ని ఆచరించటంలో ఉత్సాహాన్ని చూపించకూడదు. ఇదొక weakness of mind Mind యొక్క weakness అని ఉంటుంది.

→ Eg:- finance section లో ఉన్నవాడు production section లోకి వెళ్ళి వాడికి చూడాలని ఉంటుంది. చూడటం వరకు తప్పు లేదు. He interfears there also అలాగే production లో వాడు finance లో. అంతటితో ఆగదు. ఈ production లో ఉన్నవాడు ఏమంటాడంటే finance people are lucky people అంటాడు. ఎందుకంటే తను చేసేపని Most unlucky thing and ఎదుటివాడు చేసే పని చాలా మంచిది. అలాగే finance వాడు వీళ్ళ lucky అంటాడు. ప్రతి Company లోనూ technical & Non-technical staff అని ఉంటుంది Technical staff non-Technical staff మీద కూడా పడుతుంటారు As a group

they are jelous of other group. తరువాత Industry లో work చేసే వాళ్ళు they are jelous of university people, Acadamic people & Acadamic people they are jelous of industry people. ఈ jelous అంటే అర్థం ఏమిటంటే! స్వధర్మం నందు న్యూనతా భావం, పరధర్మం నందు శ్రేష్ఠ భావం. ఇవి మనిషి ఆధ్యాత్మిక ఉన్నతికి ఎన్నటికీ సాధించలేము అలాగ.

→ గృహస్థు సన్యాసిని చూసి అబ్బా ఏమి ప్రశాంతత్వముగా రా, ఏమి అదృష్టవంతుడురా అని అనుకుంటారు. సన్యాసం అంటే దూరం నుంచి చూస్తే అలాగే ఉంటుంది. Bills కట్టక్కర లేదని వీరి అభిప్రాయం. అతనికి జీవిత కాలం లో సన్యాసి కూడా Bills కట్టాలి. ఇలా నిలబడితే జరుగదు కాబట్టి ఎవళ్ళనో పట్టుకొని కట్టిస్తుంటాడు కాబట్టి ఈ పరాధీనత ఇది Never Ending పరాధీనత. ఈ పరాధీనత అన్నది గృహస్థులకి తప్పదు, సన్యాసులకి తప్పదు. గృహస్థుడయితే ధైర్యంగా వెళ్ళి line లో నిలబడొచ్చు. సన్యాసికి ఆ freedom కూడా లేదు నిజానికి కాబట్టి అలాగే reverse సన్యాసులు jelous of గృహస్థు.

→ శ్రీకృష్ణుడు అంటాడు Don't be that. ఆ jelous ఎందుకు వచ్చిందంటే స్వధర్మం మీద న్యూన భావము, అంటే ఇది తక్కువ అని పరధర్మము మీద గొప్పది అని. So అర్జునుడు అదే అన్నాడు గదా నా Duty నేను చేసినట్లయితే రక్తం పడిపోతుంది. అసలు రణం అయిపోయింది ప్రారబ్ధవశాత్తు, వారి ఆ సందర్భం అలాంటిది వాడి Duty వాడు చేస్తే ఎవళ్ళదో ఒకళ్ళ రక్తం చిందించినట్టు అవుతుంది.

Eg:- Surgeon, Pathalogist - రక్తం ముట్టుకుంటే సహస్ర గాయత్రి చేయాలి అని నలికి ఎవరైనా చెప్పారనుకోండి ఇంక రోజూ సహస్ర గాయత్రి చేయడానికి చాలదు time కాబట్టి, స్వధర్మము శ్రేయస్కరము. దానియందు న్యూనతా భావం ఉండరాదు పరధర్మం నందు శ్రేష్ఠత్వ భావన ఉండరాదు. వాడికి అది శ్రేష్ఠం, నాకు ఇది శ్రేష్ఠం అని అర్థం చేసుకోవాలి. ఈ స్వధర్మము నందు న్యూనత, పరధర్మమును చూస్తే ఒక ఆకర్షణ ఎందుకు వస్తుంది మనిషికి అంటే, అర్జునునికి వచ్చింది అది, అది ఎందుకు వచ్చింది అర్జునునికి? శోక మోహాలు బట్టి వచ్చింది. శోక మోహములు వాడియొక్క వివేక విజ్ఞానాన్ని తోసి పుచ్చినవి 'శోక మోహాభ్యాం అభిభూత వివేక విజ్ఞానః' అంటే తనే స్వధర్మమును విడిచి పెట్టేసి పరధర్మాన్ని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు

అక్కడితోటి context ఆఖరు. ఆ context నుంచి వచ్చే సందేశం ఏమంటే
సర్వ ప్రాణికోటి సకల మానవులు కూడా ఏసందర్భంలోనూ శోక మోహాలకి దీనత్వ
చేతనాం - వాళ్ళ యొక్క బుద్ధి చెడితే అంటే బుద్ధి శోక మోహములతో నిండి
ఉన్నట్లయితే, శోకము - మోహము కనక ఉన్నట్లయితే వాడు తప్పనిసరిగా స్వధర్మాన్ని
పరిత్యాగం చేసి ప్రతిషిద్ధ సేవ చేస్తాడు. ఏది చేయకూడదో దాన్ని చేస్తాడు
ఏది తను చేయాలో దాన్ని మానేస్తాడు. ఇప్పుడు ఆ office కి / factory కి
duty కి వెళ్ళాల్సిన వాడు ఉన్నాడనుకోండి వాడికి శోకము, మోహము ఎలా
ఏదో శోకము ఉంటుంది, ఏదో మోహము (Dellusion, భ్రాంతి, అజ్ఞానము) కా
ఏదో కొంత difficulty ఉంటుంది. ఏదో ఇంట్లో ఎవరికో ఆరోగ్యం బాలేకపోవడమో
ఏదో ఉంటుంది దానివల్ల ఏదో కొంత అజ్ఞానము దానికి తోడై వాడు ఏం చేస్తాడంటే
రాత్రి పూట ఎక్కడో తాగి తందనాలు ఆడుతాడు. మర్నాడు పొద్దున్నే Duty కి
వెళ్ళడు. Duty నుంచి జారిపోయి ఎదుట వాళ్ళని చూసి అసూయ పడుతుంటాడు
దానితోటి సమస్య మరింత జటిలం అవుతుంది ప్రతిషిద్ధ సేవ. Duty ఎప్పుడైతే
మానేసాడో తను చేయకూడని పనులను చేస్తాడు.

→ పాఠాలు చక్కగా చదువుకోవాల్సిన విద్యార్థి college కి వెళ్ళి teachers classes
చక్కగా Attend చేస్తుంటే వాడు చక్కగా మంచి మార్గంలో ఉంటాడు. వాడు అది
మానేశాడనుకోండి, ఎక్కడుంటారు pub లలోనో ఎక్కడో ఉంటారు. కనుక మానవుడు
శోక మోహములకు వశీభూతుడై వివేకాన్ని కోల్పోయి తాను చేయాల్సిన ఆ కర్మ
ధార ఉంది చూసారా, జ్ఞాన ధార ఎప్పుడైతే గడబిడ వచ్చేసిందో ఆ కర్మధారలో
కూడా దోషం వచ్చేస్తుంది. వీడు duty మానేసి తనకి సంబంధం లేనిది, తను చేయ-
-కూడని పనులు చేస్తూ ఉంటాడు. సో "ప్రతిషిద్ధ సేవా చ స్యాత్". ఇదొకటి చాలా
ప్రధానమైన అంశం.

*→ సాధారణంగా మానవ స్వభావం ఎలా ఉంటుందంటే తను ఉంటున్న profession
మారాలి అని అది ఒక ఆలోచన. తను చేస్తున్న ఉద్యోగం ఇక్కడనుంచి
ఇంకొక చోట వెళ్ళి చేయాలని, America వాళ్ళు India రావాలని, India వాళ్ళు
America వెళ్ళాలని. ఆ దృష్టికోణం ఉంది చూసారా అది సరైన దృష్టికోణం
కాదు. సరదాగా వెళ్ళాలనుకుంటే the wish is ok but it (drives) people
(binds)

(దేశము)

→ తను ఉన్న స్థానము, తనుఉన్న కాలము, తను చేస్తున్న కర్మ. ఈ మూడు ఉన్నవి గదా. మానవునికి ఒకటి లక్షణం ఎలా ఉంది ఇప్పుడు తను ఉన్న స్థానము ఎందుకూ పనికి రానిది- గ్రామంలో వాడు city అని, city వాడు గ్రామం అని అంటాడే Abids లో ఉన్న సుఖం - outskirts లో కష్టం. ఎందుకంటే people they want to move away to villages. Village లో people they want to come to city. అంటే తను ఉన్న స్థానము కంటే ఏ స్థానమైనా చాలా గొప్ప స్థానము అని వీరి అభిప్రాయము. ఇది పెద్ద అజ్ఞానము. ఇంక తను ఉన్న కాలము. నేటికి మనం 100 years కింద పుట్టి ఉండాల్సింది అని చాలామంది అనుకుంటూ ఉంటారు. ఆ రోజుల్లో అయితే ఎంతో చక్కగా బాగుండేది చుట్టూ అడవులు ఇవి అని ఉంటాం అంటూ ఎవడి సంస్కారం వాడిది కొన్ని points correct అవచ్చు కాని అర్థం లేని ప్రసంగం కదండి. తనున్న కాలం ఏదో ఒకటి ఉంది. ఈ కాలంలో మనం ఉన్నాం. ఈ కాలము శ్రేష్ఠమయినది. ఇది చాలా అదృష్టం వచ్చేసింది, కలి కాలం కాదు త్రేతాయుగం లో పుట్టి ఉండాల్సింది అని త్రేతా యుగాన్ని వీడు వర్ణిస్తూ ఉంటారు. త్రేతాయుగాన్ని వర్ణిస్తే మనకేమి వచ్చింది! మనమున్న కాలాన్ని మన మట్టుకి మనం త్రేతా యుగంగా కృత యుగంగా మార్చుకొనే ప్రయత్నం చేయాలి కాని. మనం ఉన్న కాలమే శ్రేష్ఠమైన కాలము. నేను ఉన్న దేశము శ్రేష్ఠమైన దేశము. నేను చేస్తున్న విహిత కర్మ-duty ఏదైతే కలదో అదియే శ్రేష్ఠమైన Duty-కర్మ. ఈ సత్యాన్ని వాడు గుర్తించాలంటే వాడు కోరి వికారములకు అతీతంగా ఉండాలి.

→ ఎందుకంటే కోపంలో ఉంటే ఈ స్థానంలో ఉండబట్టి ఈ కోపం వచ్చింది ఈ స్థానం కాకుండా ఆ స్థానంలో ఉంటే ఈ కోపం ఉండదు అని వాడు(భ్రమ పడు)తుంటాడు. వీడు కోపాన్ని స్థానానికి connection పెడతాడు. కోపాన్ని కాలానికి connection పెడతాడు. కోపాన్ని "అజ్ఞానానికి" connection పెట్టుకోవాలి కనుక స్వధర్మము నందు ప్రేమ. పర ధర్మం నందు అసూయ లేకుండా ఉండటం కోసం పర ధర్మాన్ని నిందించమని అభిప్రాయం కాదు మనకి అక్కర్లేనిది-దానికి గురించి value develop చేసుకోకూడదు. స్వధర్మం గురించి value develop చేసుకోవాలి ఇది ఒక పెద్ద సందేశం గీత లోని సందేశం. ఇదే అంటున్నారు శంకరులు

→ ఈ సందేశం మనకు అర్జునుని యొక్క శోక మోహాలను బట్టి ఆ విశ్లేషణ ని బట్టి మనకి లభించినది తరువాత

"స్వధర్మే ప్రవృత్తానామపి తేషాం వజ్ఞః కాయాదీనాం ప్రవృత్తిః ఫలాభిసంధిపూర్వికా ఏవ సాహంకారాచ భవతి।"

→ ఇక్కడ శంకరులు ఏం చేస్తున్నారంటే మానవ జీవితాలలో ఉండే దోషాన్ని జీవితంగా వర్ణించుకుంటూ వస్తున్నారు. ముందు అన్నింటికంటే పెద్ద దోషం చెప్పారు. ఏమిటంటే స్వధర్మము నందు నిరాదరణ - న్యూనతా భావన పర ధర్మము గొప్పది అనే feeling. పర ధర్మం గొప్పది అని అనుకోవడంలో తప్పు కాదు. పరధర్మం గొప్పది కాబట్టి ఆ ధర్మంలో ఉన్నవాన్ని చూసి వీడు అసూయ పడలేడు. అది. పరధర్మం గొప్పది అంటే అభిప్రాయం అది కాబట్టి స్వధర్మం నందు న్యూనత పర ధర్మం నందు ఉత్కృష్ట భావన. ఆ ధర్మం గొప్పది అనే భావన వాడికి ఉండాలి వీడికి ఏముందను. వాడి level లో అది గొప్పదే. ఈ రెండూ combination లో ఏమవుతుంది! స్వధర్మాన్ని Neglect చేస్తే పర ధర్మం కోసం ప్రాకులాడే స్థితికి వీడు చేరుకుంటాడు. అది ఒక పెద్ద దోషం.

→ మీరు ప్రశ్నం బాగుండి ఆ దోషంలో పడిపోకుండా మీ Duty మీరు చేసుకుంటూ ఉన్నారనుకోండి, చాలా మంది అలా ఉంటారు. ఇప్పుడు నేను చెప్పిన వర్ణన ఇది అందరికీ వర్తించదు. అర్జునుడు కూడా ఆ సమయంలో వాడు ఆ ప్రవేశం లోపల అలా ఉన్నాడు గాని పాపం అర్జునుడు కూడా అంత వరకు స్వధర్మాన్ని నిష్ఠగా చేసినవాడే. ప్రతివాడు తన ధర్మాన్ని తాను చేసుకుంటూ ఉంటాడు. ఏదో ఒక moment of weakness లో పర ధర్మం నందు ప్రీతి, స్వధర్మం నందు హీన భావన కలగచ్చు, కాబట్టి స్వధర్మాన్ని జీవితంగా అనుష్ఠించే వాళ్ళ సంగతికి వద్దాం. ~~కాబట్టి~~ అంటే one step better. కాబట్టి ఆయన అంటారు "స్వధర్మే ప్రవృత్తానామపి" స్వధర్మము నందు ముందుకు సాగేవాళ్ళలో కూడా వాళ్ళ ప్రవృత్తి, వాళ్ళ యొక్క life of action, నేను ముందే ఒక formula చెప్పాను కర్మ ధార, జ్ఞాన ధార అని రెండింటికీ synchrony ఉండాలి. So రెండింటికీ synchrony లేకపోతే అన్నీ సమస్యలే

So పరధర్మంలో కాకుండా స్వధర్మంలోనే ఉన్నారు, స్వధర్మంలో ప్రవర్తిస్తున్నారు. ప్రవర్తన అంటే మూడు ఉంటాయి వాక్కు, కాయము, మనస్సు. ఇవి ఏవిధంగా Analyse చేసుకోవటం మంచిది. ఆ విధంగా గుర్తుపెట్టుకోవటం కూడా మంచిది. ఎలాగ అంటే నీ thought ఎలా ఉందో మీరు చూసుకోవాలి. మీ thought లో దోషం కనపడిందనుకోండి టక్ మని ఆ దోషాన్ని గుర్తుపట్టాలి. మీ మాటలో దోషం కనపడిందనుకోండి అది గుర్తుపట్టాలి. మాట నోటి నుండి రాకముందు మీరు గుర్తుపట్టారా, మీరు అదృష్టవంతులే. ఆ మాటని వెనక్కి తీసుకోవచ్చు. అలా ఉంటుంది చాలా సార్లు. ఒక పదం ఉచ్చరించబోయి అప్పుడు ఇది correct కాదు అని ఆ Alertness ఉంది అనుకున్నారనుకోండి ఆ పదాన్ని ఉచ్చరించటం మానేస్తారు. ఒకవేళ ఉచ్చరించిన తరువాత పశ్చాత్తాప పడితే మళ్ళీ అటువంటి పద ప్రయోగం చేయకుండా ఉంటారు. పరుషంగా మాట్లాడను మళ్ళీ పరుషంగా మాట్లాడటం అనవసరం అనుకున్నారనుకోండి Next time ఇక ఆ పొరపాటు తగ్గుతుంది కాబట్టి వాగ్ వ్యాపారము. వాక్కుతో చేసే వ్యాపారము మీద చక్కటి నిఘా పెట్టుకొని ఉండాలి. అంటే సహజంగా వచ్చేస్తుంది ముందు కొంచెం సాధన చేస్తే తరువాత సహజంగా అయిపోతుంది. తరువాత చేతులతోటి కాళ్ళ తోటి చేసే పనులు ఇంద్రియములు. కర్మేంద్రియములతో చేసే స్థూల కర్మ ఉంటుంది దాని విషయంలో కూడా ఒక నిఘా ఉండాలి కాబట్టి మూడింటి యొక్క ప్రవృత్తి కూడా స్వధర్మంలో ఉన్నవాళ్ళ, వాళ్ళలోనే ఈ మూడూ ప్రవర్తిస్తున్నాయి. అంటే వారి thought ఎలా ఉంటుంది? స్వధర్మానికి అనుకూలంగా ఉంటుంది. వారి మాట ఎలా ఉంటుంది? స్వధర్మానికి అనుకూలంగా మాట్లాడతారు చేష్ట స్వధర్మానికి అనుకూలంగా ఉంటుంది

Eg:- ఒకతను laboratory లో పని చేస్తున్నాడు ఎప్పుడూ దిక్కుమాలిన laboratory - వాసనలు, పొద్దున్నే వెళితే సాయంత్రానికి వస్తాం. నేను ఎప్పుడూ కోప్పడేవాణ్ణి, laboratory ని నువ్వు తిట్టావంటే అది నీకు నువ్వు హాని చేసుకుంటున్నావు. ద్రోహం చేస్తున్నావు నీకు అన్నం పెట్టే సంస్థకి ద్రోహం చేస్తున్నావు, lab ని ఎప్పుడూ తిట్టకూడదు. ఎందుకంటే lab ని ఒక వృత్తిగా చేసుకొని, సమాజంలో ఒక social status ని పొంది, మనకి lab అంటే temple అది దేవాలయం

కాబట్టి అస్సలు మనం చేసే పనిని మనం నిందించుకున్నామనుకోండి
Eg:- House wife ఉద్యోగానికి వెళ్లి తమ్ముళ్ళని చూసి ఆమెకు jelous
feel అవుతుంది. దానికి ఏ కాలంలో గానీ ఆమెకు మనసులో మాట పేరు అడిగితే
నా జీవితం అంటేనే నాకే అసహ్యం వేస్తుందని, గతంలో ఈ ఉద్యోగం చేస్తున్నాను, House
wife గా ఉండటం వల్లనే ఎంత శోభో అని ఆమెకు అంటుంది. కాబట్టి House wife గా
ఉన్నప్పుడు నా కర్మ కాలిపోయింది, పొద్దున్నుంచి సాయంకాలందాకా ఇంట్లో చాకిరి,
ఇంట్లో చాకిరి చేయకపోతే ఏమిటి అవుతుంది? నాకింక చాకిరీ చేయాలా. చేసే
వాళ్ళకి it's ok. కాబట్టి House wife ఎప్పుడూ తన యొక్క స్థితిని, నిందించు
కుంటూ ఉందనుకోండి. ఎంత దోషం అంటే అది అంత తెలివితక్కువ పని అడగాని
మరొకటి లేదు. Eg:- Teacher ఉన్నారనుకోండి ఏమిటో ఈ ఉద్యోగం Bonus లు
ఇవ్వరు ఏమీ ఇవ్వరు అంటారు. Teacher ఉద్యోగం అంత ఆనందం అదిగాక మరొకటి
లేదు. వారు గుర్తించగలిగితే. High School teacher college teacher ని చూసి
అసూయ పడతారు అలాగే reverse జీతం ఎక్కువేసి. ఏముంది నిత్య జీవితం
లో రోజూ కష్టపడుతూ ఉంటారు. కాబట్టి ఎప్పుడూ కూడా వాళ్ళు ఆలోచి
తన కర్మని నిందించుకోకూడదు. ఆలోచనలో నా కర్మ కాలిపోయింది, నేను ఈ
ఉద్యోగం చేస్తున్నాను అని ఎప్పుడూ అనుకోకూడదు. పని చేసేటప్పుడు తప్పనిసరిగా
అఖండత్వంగా, సగం-సగం ఎన్నడూ చేయరాదు. ఈ దోషం వచ్చేసింది సమాజం
లో. ఎందుకొచ్చిందంటే మనం గీత యొక్క సందేశాన్ని మరచిపోవటం వలననే
వచ్చింది. దీన్ని మహాత్ములు వినోభా భావే వల్ల కూడా బాగా Hilight చేసేవారు
శంకరులు కూడా Hilight చేస్తున్నారు.

→ Anyway come back to the point, స్వధర్మాన్ని నిష్ఠగా చేసుకునే
వారు ఇంకా ఉన్నారు. అంటే వారి ఆలోచన బాగున్నది. స్వధర్మం మీద ప్రేమ
ఉన్నది వాళ్ళ వ్యాపారం బాగుండి స్వధర్మాన్ని చెప్పడం, చేసేటప్పుడు కూడా తన
వంతు కర్తవ్యాన్ని శ్రద్ధగా చేస్తారు

→ ఇంకేమిటి దోషము అంటే రెండు రకాల దోషము - కర్తృత్వము, భోక్తృత్వము
సాహంకారా - అహంకార పూర్వకంగా ఉంటుంది. నేనే చేసేవాడిని
Eg:- కీసీన During rethirement function. (service)

నేను organization కి service చేస్తాను అనే మాట అది అహంకారంలో కూడిన
మాట. అసలు ఈ organization లో work చేస్తే చాలు అని నేను వచ్చాను.
ఏ అవకాశం వచ్చినప్పుడు అక్కడికి వెళ్ళ వచ్చును. ఆ అవకాశం లభించిన కారణంగానే
నేను సమాజంలో ఒక ప్రతిష్ఠని సంపాదించుకొని ధనాన్ని సంపాదించుకున్నాను,
కుటుంబాన్ని పోషించుకున్నాను సమాజంలో ఒక Gentlemen లా బ్రతికాను
అంటే organization లో నాకున్న position ఏ కారణం. కాబట్టి ఏ రకంగా లో
చూసుకున్నా ఈ organization నాకు ఉపకారమైన సేవ చేసింది తప్పిస్తే, నేను
organization కి చేయాల్సింది చేశానో లేదా ఉన్నది I am not sure about
it. అది భగవంతుడు నిర్ణయించాలి లేదా పెద్దలు, నా పై అధికారులు నిర్ణయించగలరు వారు
బహుశా, నా కింద పని చేసే వాళ్ళు నిర్ణయించగలుగు వారు. వాళ్ళకి తెలుస్తుంటుంది
వీడు ఎంత సేవ చేస్తున్నాడు అని. నా వరకు నాకు ఏమనిపిస్తుంది అంటే పూర్తిగా
నేను చేయగలిగినంత work నేను చేసానా అని ఆలోచించుకోవాలి. ఈ దృష్టికోణం
లో మనం మాట్లాడితే నేను 20 yrs service చేస్తాను. Servic e అది
అసలు ఆ పదం తప్పు. జీతం పుచ్చుకుంటాడు వచ్చే జీతం సరిపోతదని Duty
లో ఉన్నంత కాలం దెబ్బలాడుతాడు. Do you call it service is it సేవ?
is he serving whime he is serving? తనకి తాను serve చేసుకుంటు
న్నాడు. కాని అదేం ఏమంటాడు నేను దేశానికి, organization కి సేవ చేస్తాను
అంటాడు. ఇంతకీ చెప్పి ఏమి చెప్తాడు మీకు అందరికీ సేవ చేస్తున్నాను అంటాడు.
అసలు సేవ/ ఏమిటంటే దేశాన్ని, organization ని కుటుంబ సభ్యులని వీడు
తన కోసం వాడుకున్నాడు ఇది fact అది

→ చేస్తున్నది స్వధర్మమే. కాని ఆ స్వధర్మం లో ఆ కర్తృత్వ బుద్ధి ఉన్నది తప్పు
అది. నేను మాట చెప్తే ఎవళ్ళు ఒప్పుకోరు చాలా మంది ఒప్పుకున్నారు. మీరు
New vision ఇచ్చారని. నేను చెప్పాను this is gita's vision. నేను సేవ
చేస్తాను అని వాడు అన్నాడంటే తప్పులో కాలేసాడు. He is making a wrong
statement & then వాడి అహంకారము అది వాడికి ఒక బరువు కింద తయారు
చేస్తుంది. కాబట్టి స్వధర్మం చేసే వాళ్ళలో కూడా "సాహంకార ప్రవృత్తం"
అహంకార పూర్వకమైన ప్రవృత్తి కనపడుతుంది

→

ఇంక "ఫలాభిసంధి పూర్వకం". ఇప్పుడు మనం ఉద్యోగం చేస్తారు దేని కొరకు చేస్తారు జీతం కొరకే చేస్తారు. కానీ ఓ సామెత ఒకటి ఉంది మాంసం తిన్నాం కదా అని ఎముకలు మెడలో వేసుకోకూడదు. అదే ధంగా డబ్బు కోసం ఉద్యోగం చేస్తున్నాం కదా అని ఇంక పొద్దుటూలా కూడా డబ్బు మాటే ఉండకూడదు ఏది ఉద్యోగం చేస్తున్నామో దాన్ని పూర్తిగా చేయాలి నెలాఖరుకి వెళ్ళి జీతం తెచ్చుకో-వాలి. Eg:- ఒక scientist ఉన్నాడు 30th check phone చేసి చెప్పాలి వచ్చి salary పట్టుకెళ్ళు అని చెప్పాలి. ఇంకో scientist వాడు 1st నుండి 31st వరకు ఎప్పుడూ జీతాల గురించి లెక్క lab లో ఎప్పుడూ పని చేయడు. ఇద్దరూ జీతం పుచ్చుకుంటారు. ఫలం ఇద్దరికీ సమానమే మీరు గమనించారో లేదో. ఇద్దరూ ధనాన్ని ఇంటికి పట్టుకెళ్ళి వాడుకుంటారు. కానీ ఇద్దరికీ తేడా ఉంది ఏమిటది? అంటే వీడికి ఫలము నందు తృష్ణ. ఏమేరకు ఫలము నందు తృష్ణ గలదో ఆ మేరకి Duty మీద ప్రేమ తగ్గిపోతుంది ఎందుకంటే ఈ ప్రేమ అన్నది ఒక దానిమీద ఉంటే ఇంకో దానిమీద తగ్గిపోతుంది. ఫల తృష్ణ ఎక్కువ అయితే Duty మీద ప్రేమ తగ్గిపోతుంది. రెండోవాడికి ఫలం పొందుతాడు కానీ ఫలం మీద తృష్ణ ఉండదు. ఆ ప్రేమ అంతా కూడా Duty మీద చూపిస్తాడు అందరూ మర్యాద ఇస్తారు. Scientist గారు ఆయన అని చెప్పి అందరూ మర్యాద ఇస్తారు. లోకం మర్యాద ఇచ్చేను, మానేను. ఒకప్పుడు ఇస్తారు. ఒకప్పుడు ఇవ్వరు కూడాను. వాడు మూర్ఖుడు అని అనేవాళ్ళు కూడా ఉంటారు. లోకంలో అనేక రకాలు ఉంటారు కాబట్టి అతను యోగ్యమైన పురుషుడు. ఫలం ఉంటుంది. ఫలం లేకుండా ఎవ్వరూ ఉండరు ఏ కర్మ కూడా ఫలం లేకుండా చేయరు. కానీ ఫలము నందు తృష్ణ అన్నది చాలా తప్పు. so this is one thing very intresting "ఫలాభిసంధి పూర్వకం సాహంకారం చ భవతి" కాబట్టి స్వధర్మం చేసేవాడు కూడా కర్తృత్వం తన నెత్తి మీద వేసుకొని అహంకారం తోటి స్వధర్మం చేస్తున్నాడు. ఈ స్వధర్మాన్ని చేస్తున్నంత సేపూ నాకు దీని వల్ల లాభం ఏ ఫలం ఏమిటని ఫల తృష్ణతోటి స్వధర్మాన్ని చేస్తున్నాడు. ఇది కూడా దోషమే. స్వధర్మాన్ని అసలే చేయకపోతే ఇంక అది వేరే సంగతి. స్వధర్మం చేసేవారిలో కూడా ఈ స్వల్ప, ప్రముఖమైన దోషాలు ఇవి దోషాలు అని ఎవరూ అనుకోరు సమాజంలో. ఇవి ఉన్నాయి. తరువాత

20-02 - [10:20]

"అత్ర ఏవం సతి ధర్మాధర్మోపచయాత్ ఇష్టానిష్ట జన్మ సుఖదుఃఖసంప్రాప్తి లక్షణః సంసారః అనుపరతో భవతి। ఇతి అతః సంసార బీజ భూతౌ శోకమోహౌ।"

→ శంకర భాష్యం చాలా clarity ఎక్కువ ఉంటుంది, వివేక పూర్ణంగా ఉంటుంది అలా Mathematics step wise ఎలాగో చాలా బాగా రాస్తారు. So "అత్ర ఏవం సతి" - ఈ విధంగా స్వధర్మాన్ని పూర్తిగా గాలికి వదిలిపెట్టిన వారు ఏ రకంగా శోక మోహాల తో కూడిన బాధ పడుతుంటే, స్వధర్మం చేస్తున్న వారు కూడా ఫల తృష్ణ తో కూడి, అహంకార భావం తో కూడి చేస్తున్నారు. ఒకడు అజ్ఞానం బాగా పీకల దాకా కూరుకుపోయి ఉంటే ఇంకొకడు అజ్ఞానంలో నడుము లోతు దాకా ఇంకొకడు ఉన్నాడు. దీని వల్ల ఏమిటి అవుతుందంటే ధర్మం పెరుగుతుంది, అధర్మం కూడా పెరుగుతుంది "ధర్మాధర్మ ఉపచయాత్" so రెండూ పెరుగుతాయి
Eg:- జీతం పెరుగుతుంటే Bills పెరుగుతాయి like that. Promotion వచ్చినా financial status ఏమీ మెరుగవదు. ఎందుకంటే car కొన్నాను. etc

→ ధర్మం తో పాటు అధర్మం కూడా పెరుగుతుంది అని నేను చెప్పింది, ధర్మాధర్మోపచయాత్ కేవలం ధర్మం పెరుగుతుంది అని అనుకోవద్దు మీరు. ధర్మం తో పాటు అధర్మం కూడా పెరుగుతుంది. ఎందుకంటే ఆ కర్మలో కేవలం శుద్ధంగా 100% ధర్మం ఉండదు. ఏ పిసరు అధర్మం దానికి జత పడుతుంది. సరే ఇక అధర్మం మీద పడి వ్యామోహం తో ప్రవర్తించాడనుకోండి. ఇక చెప్పేదేముంది. ధర్మం, అధర్మం కలిసి ఉంటుంది
Eg:- Smuglers కూడా మాట నిలబెట్టుకుంటారు, సత్యం మాట్లాడతారు. తరువాత నోట మాట మీద నడిచిపోతుంది. దాంట్లో మళ్ళీ పిసరంత ధర్మం కూడా ఉంటుంది సత్య వాక్య పరిపాలనము అని etc కాబట్టి ధర్మం తో పాటు అధర్మం ఉంటుంది అధర్మం తో పాటు ధర్మం ఉంటుంది. కాబట్టి మీరు జీవితంలో ముందుకు వెళుతున్న కొద్దీ స్వధర్మంలో ఉన్నా, లేకపోయినా ధర్మాధర్మాల యొక్క combination ఆ మూట పుణ్య పాపముల మూట పెరుగుతూ ఉంటుంది

→ అయితే ఈ మూట ఏం చేస్తుందంటే వీడికి కొత్త జన్మని ఇస్తుంది. ఈ కొత్త జన్మ ఎలా ఉంటుంది? పుణ్యం ఎక్కువ, పాపం తక్కువ ఉంటే ఇష్ట జన్మ సుఖమయ అంటే దేవతా జన్మ, అలాంటివి (ధర్మం) లేకపోతే (అధర్మం) America లో జన్మ అలాంటివి.

అనిష్ట జన్మ:

→ అలాగే ధర్మం తక్కువ, అధర్మం ఎక్కువ ఉంటే ఏదో ఒక పశుజన్మ, వృక్ష జన్మ ఇత్యాదులు. Eg:- భారత దేశంలో ఎద్దు లాగు పుట్టుట etc. ధర్మాధర్మముల మిశ్రమం అయితే మనుష్య జన్మ. ఈ విధంగా మీరు ధర్మ, అధర్మాలను పెంచుకుంటూ పోతే ఇష్ట జన్మ కానీ, అనిష్ట జన్మ కానీ వస్తుంది. ok జన్మ వచ్చిన తరువాత ఏమవుతుంది ధర్మాధర్మముల వల్ల సుఖము, దుఃఖము వస్తాయి. అది వరస "ఇష్ట అనిష్ట జన్మ సుఖ దుఃఖ సంప్రాప్తి లక్షణః"

→ జన్మ మరణ ప్రవాహము long range picture. short range లో ఒకే జన్మలో సుఖ దుఃఖ ప్రవాహము. ఈ long range & short range కలిపితే దానికి సంసారము అని పేరు. సంసారము Definition "ధర్మాధర్మప్రయుక్త ఇష్టానిష్ట జన్మ సుఖ దుఃఖ సంప్రాప్తి లక్షణః సంసారః" సంసారం అనే మాట ఎందుకు వచ్చిందంటే సంసరతి - గిర గిర గిర తిరుగుతూ ఉంటుంది. పుట్టడు గిట్టడు. మళ్ళీ పుట్టడం మళ్ళీ గిట్టడం ఇదే తిరగడం మళ్ళీ wheels within wheels అని సుఖము - దుఃఖము ఆ జన్మలో. అలాగ గిరగిర తిరుగుతూ ఉంటాడు దీని పేరు సంసారః

→ ఇది ఎప్పుడు End అవుతుందంటే? "అనుపరతో భవతి" - ఇది End అవదు పుణ్యం ఎక్కువ చేసుకుంటే End అవుతుందేమో - అవదు. స్వర్గానికి వెళ్ళి మళ్ళీ వాపస్. ఈ విధంగా ఈ సంసారం అనుపరతో భవతి

→ అయ్యా స్వధర్మం చేసిన వాడికీ సంసారం తప్పదు. స్వధర్మం తప్పిన వాడికి నరక ప్రాయమైన సంసారం వాడికి ఉంటుంది. అసలు ఈ సంసారానికి మూలమేమి? శోక మోహౌ - ఇతి అతః సంసార బీజ భూతౌ శోక మోహౌ. శోక మోహములే సంసారమునకు బీజములు. సంసారము అనే వృక్షానికి శోక మోహములే బీజములు అది. పెద్ద విచారం అది. తరువాత

ఇతి

→ "తయోశ్చ సర్వకర్మ సన్న్యాస పూర్వకాత్ ఆత్మజ్ఞానాత్ న అన్యతో నివృత్తిః

→ ఇతి అంటే ఆ కారణంగా, అయితే మరి ఈ శోక మోహాలే మూలం అని అంటున్నారే, శోక మోహ విచారం. చాల చక్కటి విచారం. ఈ శోక మోహాలు ఎలా పోతాయి. శోక మోహాలు పోవాలి గద. అంటే దానికి చాల ఉపాయాలు ఉన్నాయి అని

ఎవరికి తోచిన ఉపాయము వాడు చెపుతాడు. లోకంలో శోక మోహాలు పోవు
అంటే నా దగ్గరకి రండి నేను పోగొడతాను అని చెప్పేవాళ్ళు కోకొల్లలుగా ఉన్నారు. ఉదా
మీరు ఒక LIC agent ని అడిగితే నువ్వు Policy ని తీసుకుంటే నీకు శోక మోహాలు
పోతాయి అని చెపుతాడు. tourist operators - Maleshiya (or) singapoor వెళ్తే
నీకు శోక మోహాలు పోతాయి అని చెపుతారు. వాస్తు - floor, roof మారిస్తే etc
అలాగే Astrologers - చంద్రుడు - కృష్ణ పక్షం, కృష్ణ పక్షం - etc
→ ఈ విధంగా శోక మోహాములు పోవటానికి ఇన్ని ఉపాయాలని లౌకికులు చెపుతున్నారు
మతానుయాయులు చెపుతున్నారు. అందరూ నమ్మకంతోటే చెపుతున్నారు. వీటిల్లో తప్పు
చెపుతున్నారని నేను అనటం లేదు. వాళ్ళ యొక్క sincearity తో వాళ్ళు చెపుతున్నారు
వాళ్ళు చెప్పే దాంట్లో ఒకవేళ there may be a point also. You may even
grant it. But శంకరులు ఎంత నిర్మొహమాటంగా చెపుతున్నారో చూడండి. ఆయన
ఏమంటున్నారంటే శోక మోహములకు "న అన్యతో నివృత్తిః" - శోక మోహాలు మరేవిధంగా
నూ పోవు. ఒకే విధంగా పోతాయి "ఆత్మ జ్ఞానాత్" - ఆత్మ జ్ఞానము వల్లనే
పోతాయి. ఎందుకంటే మీ శోకము, మోహము మీ స్వరూపం యొక్క అజ్ఞానం వల్ల
మీకు కలిగిందనుకోండి అప్పుడు ఎలా పోతుంది ఆ శోక మోహాలు?
Eg: త్రాడు చూసి పాము అనుకొని భయపడుతున్నారు. పాము అనుకొని భయ
పడటం అంటే అది పెద్ద భయం పాములాడించే వాడికి పాము భయం ఉండదు
వాడు కొంచెం పాములతోటి కొంత అలవాటులో ఉంటాడు. పాము కూడా వాడ్ని
కరవదు అది పారిపోవటానికే ప్రయత్నిస్తుంది. అది కరిచిందంటే అది సర్వత్రా
corner అయినప్పుడే కరుస్తుంది. కాని త్రాడు చూసి మీరు పాము అనుకున్నారనుకోండి
చాలా భయం కలుగుతుంది. పాము is harmless creture but still people have
fear of snake అందుకనే వీడికి త్రాడులో పాము కనపడుతుంది. వీడికి భయం ఉండబట్టే
త్రాడు లో పాము కనపడుతుంది. త్రాడులో పాము ఎందుకు కనపడాలి. మాల కనపడొచ్చుకదా
వీడికి మాల ఎందుకు కనపడుతుంది? వీడికి పాము అంటే భయం. పాము కనపడుతుంది
→ ఇప్పుడు ఆ పాము భయంతో వీడు suffer అవుతున్నాడు. వణికిపోతున్నాడు. గుండె
వేగంగా కొట్టుకుంటుంది. ఇప్పుడు దాని నుండి బయట పడాలంటే వీడు వాస్తే,
Astrology నా, లేకపోతే నాగదేవత పూజనా, నాగ జపమా లేకపోతే కర్రలు పట్టుకొచ్చి

ఉంటుంది. ఆత్మ జ్ఞానము లేకపోతే ఈ రెండు ధారలు కూడా కలుషితములు అయి
ఉంటాయి. దాంట్లో ఇంక ఏమీ సందేహము కూడా లేదు. కాబట్టి ఆత్మ జ్ఞానము is the
only way. there is no other way ఆ మాట కూడా అంటారు "ఆత్మ
జ్ఞానాత్ నివృత్తిః న అన్యతః". ఆత్మ జ్ఞానం వల్ల శోక విమోహాలు పోతాయి మరో
రకంగా పోవు.

*→ అయితే ఈ ఆత్మ జ్ఞానం గురించి ఏదైనా ఒక మాట చెప్పండి ప్రధానమైనది
"సర్వ కర్మ సన్యాస ప్రాప్యకాలే" ఆత్మ జ్ఞానము అంటే ఆత్మ అకర్త, అభోక్త. ఇది
ఆత్మ జ్ఞానము. ఆత్మ అంటే ఏమనుకుంటావే ఇవే. ఆత్మ అంటే మీ సత్త, కాదు, మీరు
మీరు కాదు అని అనుకునేరు. You are the ఆత్మ. ఎందుకంటే ఆత్మ గురించి
చెబితే మీ ఆత్మ గురించి చెబుతున్నారా, అలాగ Don't keep a distance
you may tend to do that mistake therefore I cut it there. So
ఆత్మ అంటే మీరే. So ఇప్పుడు నేను కర్తను, నేను భోక్తను అనేటువంటి ఒక భావ
జాలము ఏదైతే కలదో, మనిషి ఆ భావంలో బతుకుతూ ఉంటాడు. Never occurs
to him that he is not the doer & he is not the enjoyer it never
occurs to him. ఇప్పుడు Doer అంటే నేను ఈ పని చేస్తాను అని అంటాడు
నేను ఈ పని చేస్తాను అనే వాక్యాన్ని గనక విశ్లేషణ చేస్తే దాంట్లో వీడి పాత్ర 1%
కూడా ఉండదు. Eg - చెట్టు కి కాయలు కర్తను నేనే. చెట్టుని మీరు తయారు
చేయటం ఏమిటి? విత్తనం ఉంటుంది ఆ విత్తనానికి శక్తి ఉంటుంది. దానిని నేలలో వేసిన-
-ప్పుడు ఆ నేలకి, నేల అంటే Neutritious medium. అది అన్నీ ఆకర్షిస్తుంది
నేల, నీరు, గాలి, ఆకాశం, సూర్యకాంతి. పంచభూతములు. అన్నీ ఉన్నాయి. ఆయన ఏదో
Nursery నుంచి తెచ్చి నాటాను అంటే Nursery లో అది తయారు చేసింది వీడు
కాదు. దాంతో 99% knock off చేసినాము. ఆయన కర్తృత్వంతో. అది ఆయన
ఒప్పుకున్నారు. పోనీ ఆ 1% అయినా నేను ఇవ్వలేవా, ఇవ్వనా? అంటే నేను ఏడో class
కి అంటే ఓ నాలుగు రోజులు తరువాత ఆ 1% ఉండదని మీరు చెప్పండి అని చెప్పా.

→ ఆ 1% అని అన్నాను అదికూడా తప్పు. అంటే ఇప్పుడు నాయందు ఎంత ఉన్నట్టు కర్తృత్వం?
Zero. నేను కర్తను కాను. భగవంతుడు అయితే ఈశ్వరుడు కర్త అని అంటాడు. జ్ఞాని
అయితే ప్రకృతి కర్త అని అంటాడు. నేను కర్తను అని ఎవడు అనుకుంటాడో వాడు

విమా ఫలత్యా. అంటే వచ్చినట్టువంటి విరాహము గలవాడు అలా అనుకుంటాడు
→ ఇదొక ప్రతిపాదన. కొంచెం ఉన్నతమైన ప్రతిపాదన. కాబట్టి ఆత్మ యందు
కర్తృత్వము లేదు. ఎప్పుడయితే కర్తృత్వము లేదో భోక్తృత్వము కూడా లేదు
→ కాబట్టి ఇంతవరకు కర్తని, భోక్తని నేను అని అనుకున్నాను ఇప్పుడు తెలుసుకున్నాను
కర్తని, భోక్తని నేను కాను. అంటే ఇప్పుడు నేను ఏమి చేస్తున్నమాట? కర్తృత్వ, భోక్తృత్వ
లని సన్యాసం చేసాను. కర్తృత్వ భోక్తృత్వ సన్యాసమునకే కర్మ సన్యాసము అని పేరు.
→ అన్ని కర్మల సన్యాసము అయిపోయింది Eg:- పూజ చేసి శ్రీకృష్ణార్పణమస్తు అని
దక్షిణ ఇచ్చి అది నేనే ఇచ్చాను అంటాడు. అలాగ పేరు అహంకారం మీద ఓ కర్మని
త్యాగం చేసి ఇంకో కర్మని పట్టుకుంటాడు. ఓ కర్మ తరువాత ఇంకో కర్మ అలాగ కాదు దాన్ని
సన్యాసం చేయటం. కర్తృత్వ, భోక్తృత్వాలని సన్యాసం చేయాలి. అసలు ఇక మూలాన్ని
సన్యాసం చేసేస్తే ఇంక సర్వ కర్మ సన్యాసం అయిపోతుంది. కర్మలని సన్యాసం చేస్తే
ప్రతిసారి చేయాల్సి ఉంటుంది. అసలు కర్తృత్వ భోక్తృత్వాలని సన్యాసం చేస్తే
చలనము, Movement, Actions నడుస్తూ ఉంటాయి. కర్త భోక్త ఉండడు.
అది సర్వ కర్మ సన్యాసం. అంటే కర్మలని మానేయటం సర్వ కర్మ సన్యాసం చేస్తాడు
అది గమనించాలి. కర్మలని మానేసి సర్వ కర్మ సన్యాసం ఏమి కాదు. ఇదంతా మనం విస్తారంగా
చూస్తాము. ఇక్కడ మాత్రం కిల అంటూ వచ్చేసినట్టుగా చెప్తారు భాష్యకారులు నేను
మళ్ళీ Explain చేస్తాను. సన్యాస శబ్దం భగవద్గీతలో చాలాసార్లు వస్తుంటుంది ఈ పైన
కూడా Most of the times అర్థం ఏమిటంటే లక్షణ రూప సన్యాసం అనేది గీతలో అర్థం
ఏమిటంటే ఆత్మ యందు అజ్ఞానము చే ఆరోపించబడిన కర్తృత్వ భోక్తృత్వములను
జ్ఞానము చే తిరస్కరించుట. వాటిని ఉంచాల్సిన చోట ఉంచుట. ఈశ్వరుని దగ్గర
లేక పోతే ప్రకృతి దగ్గర. అని ఆ విధంగా కర్తృత్వ భోక్తృత్వ త్యాగము. సన్యాసము
అంటే వాటిని ఉంచాల్సిన చోట ఉంచటం. అది ఉంచాల్సిన చోట ఉంచాలి wrong
place లో ఆత్మ యందు పెట్టుకోవద్దు. మనం చూద్దాం ఇది ఇది ఆత్మ జ్ఞానం యొక్క
లక్షణం. కాబట్టి ఈ ఆత్మ జ్ఞానాన్ని ఇంకొంచెం స్పష్టంగా పరిచయం చేయటం
జరిగింది. 10 అకర్త, అభోక్త ఆత్మ జ్ఞానము. దాన్ని మనము విస్తారంగా చూస్తాము.
ఇదిగో ఇది మీరు తెలుసుకోండి. మీకు కొన్ని మోహాలు ఉంటాయి చూడండి ఎంత లోతైన
ప్రతిపాదనో ఇది. ఎలాగ మోహం తొలిగిపోతుంది? ఆ వివరం తరువాత చూద్దాం.

తరువాత

దాన్ని చంపటమా?, లేకపోతే పాము మంత్రగాళ్ళని తీసుకురావటమా? ఏం చేయాలి?
→ నిజానికి ఈ list లో వాడు ఏం చేసినా భయం పోదు, పైగ ఆ భయాన్ని కొంత ఇది బలం కూడా చేస్తుంది. భయాల వైద్యున్ని తీసుకొచ్చాడంటే వాడు ఏదో చెప్పలేడు దానికి పిచ్చి ఉన్న భయం రెట్టింపు అయ్యేది చెప్పలేడు. కాబట్టి దానికి చేయాల్సింది ఒక్కటే ఆ పక్కనే వెళుతున్న పెద్దమనుషుడు ఏమిటిరా అలా వణికిపోతున్నావ అంటే, పాము. ఇక్కడ పాముని వెక్కిరించి వచ్చాను అంత భయాలు పడలేను let me see అని జేబులోంచి Battery light తీసి వేసాడు. వేస్తే అది పాము కాదు తాడు అని తెలిసింది. తెలియగానే ఆ భయం పోయిందంటే.

*→ ఎందుకు ఎలా పోయింది భయం. పాత్రగంట నుంచి మనిషిని చూపేసిన భయం, అలా అర్క్షణం లో ఎలా పోయింది? "అజ్ఞానం వల్ల కలిగిన భయం. కనక జ్ఞానం వల్ల పోతుంది.

*→ నిజానికి అజ్ఞానము వలన ఏది సంప్రాప్తమవుతుందో అది వాస్తవంలో సంప్రాప్తంము కాదు. అజ్ఞానం యొక్క లక్షణం అది కనుక అది చాలా దృఢంగా ఉండొచ్చు. ఎంత దృఢంగా ఉన్నా కూడా అది అజ్ఞానం చేత వచ్చిందంటే అది వాస్తవం కాదు. ①, ② ఏమిటంటే అది పోయే ఉపాయం జ్ఞానము ఒక్కటే

→ అంటే మీరు అడగచ్చు, అలా కాదండి మేము నాగ దేవతకి పూజ చేస్తే పోదా అని. పోతుంది. ఎలా పోతుందంటే నాగ దేవతకి మీరు పూజ చేస్తే ఆ దేవత అనుగ్రహం మీ మీద కలిగి ఆ Battery light ఉన్న మహాత్ముణ్ణి అటువైపు పంపిస్తుంది ఆ నాగ దేవత. నాగ దేవత కూడా నీకు అలాగే Help చేస్తుంది. అలా శాస్త్రం స్పష్టంగా చెపుతోంది శాస్త్రాలు ఎప్పుడు యుక్తికి విరుద్ధంగా, ప్రత్యక్షానికి విరుద్ధంగా మాట్లాడదు. శాస్త్రం ఎప్పుడూ correct గానే మాట్లాడుతుంది

→ Self knowledge is the only way to Eradicate the dellusion & sorrow there is no other way.

→ తరువాత నేను ఇందాక ఒక formula చెప్పాను కర్మ ధార, జ్ఞాన ధార అని నేను గనక ఆత్మ స్వరూపాన్ని తెలుసుకోకపోతే మీ కర్మ ధార, జ్ఞాన ధార ఆ రెండు ప్రవాహాలు. జీవితంలో ఆ రెండే ఉంటాయండి ఇంకా నుంటాయండి. ఈ రెండు ధారలు కూడా కలుషితంగానే ఉంటాయి. మీ కర్మలు కలుషితంగా ఉంటాయి. మీ జ్ఞానం కలుషితంగా

→ తముపదిదిక్షుః సర్వలోకానుగ్రహార్థం అర్జునం నిమిత్తం కృత్వా ఆహ భగవాన్ వాసుదేవః అశోచ్యానిత్యాది ॥"

→ కాబట్టి ఆత్మజ్ఞానమే శోక మోహ నివారణ హేతువు. మరో హేతువు లేదు. అనేప్పుడు ఇప్పుడు శ్రీకృష్ణుడు దేన్ని బోధించాలి? ఆత్మజ్ఞానాన్ని బోధించాలి. మరోటి మరోటి బోధిస్తే ఎలాగ. ఒకవేళ కర్మను బోధించినా ఆత్మజ్ఞానానికి అంగంగా బోధించాలి. ఉపాసనని, భక్తిని బోధిస్తే ఆత్మజ్ఞానానికి supporting గా బోధించాల్సి ఉంటుంది. ఎందుకంటే ఆత్మజ్ఞానము వల్లనే శోక మోహములు పోతాయి.

→ Eg:- Train లో ప్రయాణం చేయాలంటే ticket చేతికి ఇవ్వాలి గానీ, తినేపదార్థాలు ఇస్తే ఇన్నింటి ఫలమేం లేదు. కానీ ticket ఇచ్చి అవి ఇవ్వొచ్చు. కనుక ముందు ఆత్మజ్ఞానమే ప్రధానము, మిగతావి secondary. అది ఉపదిదిక్షుః. అంటే ఆత్మజ్ఞానమును ఉపదేశించకోరు వాడై శ్రీకృష్ణుడు. సాక్షాత్తు భగవానుడు వాసుదేవ పుత్రుడు - ఆయన దానిని ఉపదేశించాలని అనుకున్నాడు. అర్జునునికి ఉపదేశించేటప్పుడు Highest ఏదో అది ఉపదేశిస్తాడు గాని, తాత్కాలికంగా ఓ మాట చెప్పేసి వదిలించుకుందామని చేయడు. నిజానికి ఉపదేశాన్ని ఆయన సర్వలోకానుగ్రహార్థం - సకల మానవాళికి అందించుటకొరకు ఆయన బోధించాడు. మరి అర్జునుడికి ఎందుకు బోధించాడు? అర్జునుడు నిమిత్తము. ఈ నిమిత్తము అనేమాట శ్రీకృష్ణుడికి చాలా ఇష్టం. అందుకనే చాలాసార్లు దాన్ని ప్రయోగిస్తున్నారు "నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్" - సాధకుడు అర్జునుడిలా తయారవ్వాలి. అర్జునుడు నిమిత్తం. ఏమిటి నిమిత్తము అంటే గాలి వేణువు గుండా ప్రసరించినప్పుడు దానిలోంచి సంగీతం బయటికి వస్తుంది. మరి ఆ వేణువు ఏం చేస్తున్నట్లు? ఇది సంగీతాన్ని సృష్టిస్తుందా? లేదు. ఎందుకంటే గాలి సంగీతం అవుతుంది మరి వేణువు లేకుండా గాలి సంగీతం అవుతుందా? లేదు. కాబట్టి వేణువు ఏమిటి అంటే నిమిత్తము.

→ నిమిత్తం అవడం అంటే ఏమిటి? మధ్యలో అడ్డంకులు ఏమీ పెట్టకూడదు. వేణువు లోపల ఏమీ లేకుండా clean గా ఖాళీగా ఉండాలి అలాగే న జీవితం భగవంతుని యొక్క శక్తికి ఒక వేణువుగా తయారవాలి అంటే లోపల అడ్డంకులు ఉండకూడదు. ఏమిటి? కర్తృత్వ, భోక్తృత్వములే అడ్డంకులు. మన కర్తృత్వ భోక్తృత్వాలని తీసి పక్కన పెడితే జీవితం వేణువు అయిపోతుంది. ఇప్పటికే దేహం వేణువు లాగే ఉంటుంది కూడా.

→ హే సవ్యసాచి. ఎడమ, కుడి చేతులతో బాణాలు వేసేసి మనగలిగిన ఉపకరణం నువ్వు అనే భావన పక్కన పెట్టు. నిమిత్తమాత్రుడవు కమ్ము. అంటే ఈ ఉపాధి ద్వారా జరగాల్సిన కృత్యాన్ని జరగనీయి. నువ్వు అటువంటి కావద్దు. ఏమిటి అటువంటి? అహంకారము, మమకారము (భోక్తృకర్తృత్వము). సో ఈ రెండు గుణాలు. కాబట్టి ఈ రెండూ నువ్వు పక్కన పెట్టెయ్. పక్కన పెట్టేస్తే అర్జునుడు నిమిత్తము అని మాత్రం జగత్తుకి బోధించాడు శ్రీకృష్ణుడు.

→ కాబట్టి ఒకటిగా అర్జునుడ్ని నిమిత్తంగా చేసుకొని భగవాన్ వాసుదేవః ఆహ అశోచ్యాన్ ఇత్యాది.

→ ఏమని చెప్పాడు ఆయన అశోచ్యానన్వశోచస్త్వం అని మొదలు పెట్టి చెప్తున్నారు.

సముచ్చయ వాదము (పూర్వ పక్షము): (02/17 (67) 21-01 - 20:30)

→ ఇక్కడినుంచి ఒక విచారము. అంటే చర్చ. "అత్ర కేచిదాహుః..." అనే అంశంలో కొంతమంది ఇలా చెప్తున్నారు. ఎందుకంటే ఆత్మజ్ఞానము ఒక్కటే మోక్ష సాధనము అని అనగానే, చాలా మంది నుండి నిలబడతారు objection తో. ఎందుకంటే ఆత్మ జ్ఞానము ఒక్కటే అయితే మరి మా మాట ఏమిటి? మేమంతా ఒక system ఏర్పాటు చేసి పెట్టుకున్నాము, where do we stand అని కర్మవాదులు, ఉపాసనా వాదులు వీళ్ళు అన్నారు, మాకు అలా కుదరదు. మా కర్మ నిష్ఠ ముఖ్యం అంటారు వాళ్ళు. అన్ని వాదములను సరిచేయాల్సి ఉంటుంది ఎందుకంటే ఎవరో ఒక్కరు అన్నారంటే ఆ సందేహం మనకి కూడా వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఒక విస్తృతమైన చర్చ మళ్ళీ class లో.

"ఇక్కడ టీకలు ఒక పూర్వ పక్ష సిద్ధాంతాన్ని చెప్తున్నారు

→ "అత్ర కేచిద్ ఆహుః - సర్వ కర్మ సన్న్యాస పూర్వకాద్ ఆత్మ జ్ఞాన నిష్ఠా మాత్రాద్ ఏవ కేవలాత్ కైవల్యం న ప్రాప్యత ఏవ। కిం తర్హి? అగ్నిహోత్రాది శ్రౌత స్మార్త కర్మ సహితాద్ జ్ఞానాత్ కైవల్య ప్రాప్తిః ఇతి సర్వాసు గీతాసు నిశ్చితః అర్థః ఇతి"

→ అసలు మొట్టమొదటే పెద్ద ప్రారంభం గీతలో - కర్మ గొప్పదా, జ్ఞానం గొప్పదా? అనేది దృష్టిని బట్టి వాదిస్తుంది Eg:- బాల గంగాధర్ తిలక్ - గొప్ప జ్ఞాని - గీతా రహస్యం వ్రాసారు అంటారు jail లో - కర్మ సిద్ధాంతాలు - ప్రేమ లేదు అని కాదు - విశ్వాసానికి అవకాశం లేదు. కర్మ ప్రధానంగా రాసారు - అంటే - స్వాతంత్ర్య సంగ్రామంలో ఉన్నారు - బానిసలకి జ్ఞానం ఏమిటి? - స్వతంత్రులకి జ్ఞానం గానీ - సమాజానికి కర్మ ప్రాధాన్యతే బోధించాలి మనం అని అంటాడు

→ కాబట్టి కర్మ గొప్పదా జ్ఞానం గొప్పదా? అనే విచారం ఆ మిడిమిడి జ్ఞానం గలవాళ్ళకే గానీ మహాత్ముల దగ్గర ఆ భేదం ఏమీ ఉండదు. సో ఏది గొప్పదో మనకి స్పష్టంగా తెలుస్తుంది